క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న గ్రంధి రవితేజ

భీమవరం(ప్రకాశం చౌక్): క్రీడలు యువతకు శారీరిక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వైఎస్సార్ సీపీ నాయకుడు గ్రంధి రవితేజ అన్నారు. డీఎన్నార్ కళాశాల గన్నాబత్తుల వారి ఆట స్థలంలో ఏర్పాటు చేసిన ధనాల లక్ష్మి నరసింహ మెమోరియల్ రాష్ట్రస్థాయి రెల్లి కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెల్లి కమ్యూనిటీ తరపున ఇలాంటి టోర్నమెంట్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బొచ్చ ధర్మ, సంఘం నాయకులు ధనాల సాయి, నీలాపు వెంకట్ ధనాల పవన్ కుమార్, డి.పరమేష్, ధనాల రాము, డి.బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కారం



పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): ఆదిత్య స్కూలులో పదో తరగతి ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించిన ట్టుస్కూల్ డైరెక్టరు లయన్, డాక్టర్ ఆదిత్య కృష్ణంరాజు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జీఎస్ డీఎస్ మేఘన, బీహెచ్ఎస్ చైతన్య వర్మ, ఎన్.నవ్య, సీహెచ్ నీలా సంజీవని, జె.మృదుహాసిని, కె.పాల్ సుధాకర్ తదితరులను అభినందించారు. పలు బహుమతులతో విద్యార్థులను సత్కరించారు. ప్రిన్సిపల్ కెవి సత్యనారయణ, బి.యుగసుధ తదితరులు పాల్గొన్నారు.

భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు

పాలకోడేరు: వేండ్ర గ్రామానికి చెందిన తన భర్త నక్కా ప్రేమానందం(42) ఈ నెల 9 వ తేదీ నుంచి కనిపించడం లేదని అతని భార్య నక్కా ప్రసన్న శుక్రవారం సుజాత పోలీసులను ఆశ్రయించింది. ప్రేమానందానికి మద్యం అలవాటు ఉందని, అప్పుడప్పుడు ఇంటి నుంచి వెళ్ళిపోయి నాలుగైదు రోజులకు తిరిగి వస్తుంటాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

త్వరితగతిన ధాన్యం సేకరణ



రామన్నపాలెం సచివాలయంలో ధాన్యం రికార్డులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ

మొగల్తూరు: ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామన్నపాలెం 2 సచివాలయాన్ని సందర్శించి ధాన్యం రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ అనిల్ కుమారి మాట్లాడుతూ రామన్నపాలెం 1, 2 సచివాలయ పరిధిలో సుమారు 200 ఎకరాలు కోతలకు రావాల్సి ఉందని, 1121 రకం విత్తనాలు వినియోగించడం వల్ల ధాన్యం దిగుబడి ఆలస్యమైందని వివరించారు. దీనిపై స్పందించిన ఆయన ఈ నెలాఖరుకు పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం డబ్బులు కూడా ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జి.అనిత కుమారి, వీహెచ్ఏ రాజగోపాల్ తదితరులున్నారు.

హైవే అథారిటీ అధికారులకు వినతి

నరసాపురం రూరల్: మండలంలోని సీతారామపురం వద్ద నిర్మించిన టోల్‌గేట్ పేరుమార్పు, స్ట్రీట్‌లైట్ల ఏర్పాటు, పైపులైన్ల పునరుద్ధరణ, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ నేషనల్ హైవేస్ అథారిటీస్ వారి కార్యాలయంలో వినతి పత్రం అందించారు. శుక్రవారం సీతారామపురం గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షుడు పులపర్తి ప్రతాప్, పలువురు గ్రామస్తులతో కలిసి మచిలీపట్నంలోని హైవే అథారిటీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించి అందులో పేర్కొన్న సమస్యలను వారికి వివరించారు. జాతీయ రహదారి నిర్మాణ సమయంలో సుమారు కిలోమీటరు మేర పాడైన గ్రామానికి తాగునీటిని అందించే పైపులైన్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని, అలాగే స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయడం, జాతీయ రహదారిని ఆనుకుని మూడు చోట్ల అప్రోచ్ రోడ్లు నిర్మించాల్సి ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు.

భీమవరంలో అభివృద్ధి పరుగులు

- సీసీ రోడ్ల నుంచి కమ్యూటి భవనాల నిర్మాణాలు
- గడిచిన నాలుగేళ్లల్లో రూ.50 కోట్లతో పనులు
- తాజాగా మరో రూ 25.4 కోట్లు అభివృద్ధి పనులు



35 వార్డులో బీటీ రోడ్డు

నిధుల వివరాలు	నిధుల మొత్తం	అభివృద్ధి పనులు
మున్సిపాలిటి నిధులు	రూ.15 కోట్లు	62
బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులు	రూ.10 కోట్లు	26
మున్సిపాలిటి నిధులు	రూ 40 లక్షలే	8
15 వ ఆర్థిక సంఘం నిధులు	రూ.5 కోట్లు	పట్టణ సుందరీకణ పనులు

భీమవరం(ప్రకాశం చౌక్): నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అభివృద్ధికి దూరంగా ఉన్న భీమవరం పట్టణం ప్రస్తుతం సీఎం వైఎస జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో భీమవరం పట్టణం అభివృద్ధికి చిరునామగా మారింది. పట్టణంలో ప్రతి వార్డుల అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకు సంబంధించి పనులు చేపట్టారు. దీంతో పట్టణంలో ఏ వార్డుకు వెళ్లీన సీసీరోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు వంటి ప్రజాపయోగ పనులు కనిపిస్తున్నాయి. గతంలో మున్సిపల్ పాలకవర్గం ఉండి కూడా పట్టణాన్ని అభివృద్ధి చేయలేదు. దాంతో అధ్వానంగా ఉన్న రోడ్లు, డ్రెయిన్లుతో పట్టణ ప్రజలు వర్షకాలంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పడు పట్టణ ప్రజలకు ఆ బాధలు లేవు డ్రెయిన్స్‌లో సిల్ట్ తొలగింపు దగ్గర నుంచి సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం వరకు అన్ని ఈ ప్రభుత్వంలో వేగంగా జరుగుతున్నాయని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ 50 కోట్లుతో అభివృద్ధి పనులు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గడిచిన నాలుగేళ్లల్లో మున్సిపాలిటి నిధులు రూ.50 కోట్లుతో భీమవరం పట్టణాన్ని అభివృద్ధి చేశారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, బీటీ రోడ్లు, పార్కులు అభివృద్ధి, తాగునీటి సరఫరా పనులు, భవనాల మరమ్మతులు వంటి అభివృద్ధి పనులు చేశారు. మున్సిపాలిటి జనరల్ నిధులు రూ 15.40 కోట్లు, బీపీఎస్,ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన ఆదాయంలో రూ 10 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, పట్టణ సుందరీకరణ పనులు చేపట్టారు. మొత్తం రూ.30.40 కోట్లతో 98 పనులు చేపట్టారు. అందులో రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నారు. రజకులకు ఒకటి, అగ్నికులక్షత్రియలకు ఒకటి చొప్పున రెండు కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేయనున్నారు.

అభివృద్ధికి ఎమ్మెల్యే గ్రంధి, కలెక్టర్ ప్రశాంతి కృషి

పట్టణం అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ప్రతి వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని వార్డుల్లో పర్యటించి అధ్వానంగా ఉన్న రోడ్లను సీసీ రోడ్లు, బీటీ రోడ్లుగా అలాగే డ్రెయిన్లు, కల్వర్ట్‌లు నిర్మాణం చేయించి వేగంగా ప్రజావినియోగంలో తీసుకుచ్చారు. ప్రతి ఏడాది వర్షకాలం ముందు డ్రైయిన్ల సిల్ట్ తొలగించడం పనులు చేయిస్తున్నారు. అలాగే ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి పనులు వేగంగా పూర్తయ్యేలా కృషి చేస్తారు. అలాగే భీమవరం మున్సిపాలిటి ప్రత్యేక అధికారిగా ఉన్న కలెక్టర్ పి.ప్రశాంతి పట్టణం అభివృద్ధి, సుందరికరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. జిల్లా కేంద్రంగా ఉన్న భీమవరం పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. దాతలను ప్రోత్సహించి వారి సీఎస్ఆర్ నిధులతో సుందరికరణ పనులు చేయిస్తున్నారు. దీంతో భీమవరం పట్టణానికి మహర్దశ వచ్చిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



భీమవరం 32 వార్డులో నిర్మించిన సీసీ రోడ్డు



వార్డులో నూతనంగా నిర్మించిన డ్రెయిన్

పట్టణ అభివృద్ధే లక్ష్యం



భీమవరం పట్టణాన్ని అన్ని రకాలగా అభివృద్ధి చేయడంమే లక్ష్యంగా పని చేస్తున్నాను. వార్డుల్లో పర్యటించి అక్కడ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేశాం. ప్రజలకు అభిష్టం మేరకు అభివృద్ధి పనులు చేశాం. ఎక్కడైనా రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేయాల్సి ఉంటే నా దృష్టికి వచ్చిన వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే నిర్మాణాలు చేపడుతున్నాము. భీమవరం పట్టణం రాష్ట్రంలోని కార్పొరేషన్ కలిగిన పట్టణాలతో పోటిపడేవిధంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుని శ్రమిస్తున్నాం.

– గ్రంధి శ్రీనివాస్, ఎమ్మెల్యే

పుస్తక పఠనంపై ప్రత్యేక శిక్షణ



ఉండిలో పుస్తక పఠనంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

ఉండి: ప్రత్యేకమైన శ్రద్ధతో పుస్తకాలు చదివితే మంచి ప్రయోజనం ఉంటుందని ముద్ద యోగా హెల్త్ పౌండేషన్ ప్రతినిధి ఎస్‌కే సయ్యద్‌వల్లీ అన్నారు. శుక్రవారం ఉండి లైబ్రరీలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తక పఠనంపై ప్రత్యేక పద్ధతులు, యోగాసనాలతో చేకూరే ఆరోగ్యంపై వివరించారు. చదువుకునే సమయంలో ఏకాగ్రత అనేది చాలా ముఖ్యమని అన్నారు. ఏకాగ్రత లేకుండా గంటల కొద్దీ చదివితే ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. అలాగే శరీరం మొద్దు బారినట్టు కాకుండా ఎప్పుడు చురుగ్గా ఉండాలన్నారు.

మండల పరిషత్ నిధులతో కాలువ రేవుల నిర్మాణం

పెనుగొండ: మండల పరిషత్ నిధులతో పెనుగొండలో పలు కాలువ రేవుల మరమ్మతులు, నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) తెలిపారు. పెనుగొండ శాంతి నగర్‌లోని శిథిలావస్థకు చేరిన దూళ్లరేవును తొలగించి వాటి స్థానంలో స్నానాల రేవు, దూళ్ల రేవుల నిర్మాణాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కాలువలకు నీరు వచ్చేలోపు నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు. వీటితో పాటు కళాశాల కూడలి వద్ద విద్యార్థులు, వాసవీ శాంతిధాం, వాసవీ మూలవిరాట్ ఆలయానికి వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించడానికి సీఎస్ఎల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలో రూ.1.73 కోట్లుతో పనులకు ఆమోదం తెలిపామని, వీటితో అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, పిల్లి చాముండేశ్వరావు, దొరారెడ్డి, తమనంపూడి శ్రీను, తమనంపూడి రామిరెడ్డి, తిక్కిరెడ్డి పవన్, కుడిపూడి సుబ్రహ్మణ్యం, దొంగ ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



విలేకరులతో మాట్లాడుతూన్న పాతపాటి శ్రీనివాస్‌రాజు

కాళ్ల: 'తమ కుటుంబంపై ఆధార అభిమానాలు చూపిస్తు మా వెన్నంటే ఉంటు దివంగత నేత పాతపాటి సర్రాజు చేపట్టిన క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఆయన కుమారుడుడైన నాకు క్షత్రియ కార్పొరేషన్ పదవి ఇచ్చి సీఎం జగన్‌మోహన్ రెడ్డి మా కుటుంబానికి గుర్తింపుని ఇచ్చారు' అని పాతపాటి శ్రీనివాసరాజు సీఎం జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన గృహం వద్ద శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుంచి తన తండ్రి పాతపాటి సర్రాజు కుటుంబంపై ఆధారాభిమానులు చూపించే వారిని గుర్తు చేసుకున్నారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం కూడా ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా కుటుంబం వెన్నంటే ఉన్నారని స్పష్టం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం తన తండ్రి సర్రాజు ను గుర్తించి రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా పదవిని అప్పగించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్షత్రియులందరికీ సేవ చేసే భాగ్యాన్ని కల్పించారని తెలిపారు. అయితే ఆయన మరణానంతరం ఆ పదవిని ఆ కుటుంబానికే ఇవ్వాలనే ఆలోచనతో ఆయన కుమారుడైన నాకు మళ్లీ క్షత్రియులందరికీ సేవ చేసే అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 14న విజయవాడలో క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో వెంకటేశ్వరరావు రెసిడెన్సీ ,ఆర్టీసీ కాలనీ , సాయిబాబా టెంపుల్ రోడ్డులో బెంజ్ సర్కిల్ వద్ద కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. అంతేకాకుండా అదే రోజు క్షత్రియ కార్పొరేషన్ భవనం కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాళ్ల ఆకివీడు మండలాల పార్టీ కన్వీనర్లు గణేశ్న రాంబాబు, గుండుగొల్లు ధనరాజు, ఆకివీడు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు, పార్టీ నాయకులు వేగేశ్న సూర్యనారాయణ రాజు, మంతెన చిన నరసింహారాజు, కడితల సాల్మన్ రాజు,బొల్లా అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నర్సుల దినోత్సవం



నర్సులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం తహసీల్దార్ కార్యాలయంలోని క్విట్ ఇండియా స్తూపం వద్ద నర్సుల దినోత్సవాన్ని నిర్వహించారు. విశిష్ట సేవలు అందిస్తున్న ప్రభుత్వ నర్సులకు ప్రశాంసా పత్రాలతో సత్కరించారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి ఏఆర్టి సెంటర్ వైద్యులు డాక్టర్ ఎం.గోవిందబాబు మాట్లాడుతూ నర్సు వ్యవస్థకే ఆదర్శం ప్రపంచ వ్యాప్తంగా నైటింగేల్ అని తాను ఉన్నత కుటుంబంలో జన్మించినా నర్సింగ్ వ్యవస్థను ఎన్నుకొని లక్షలాది మందికి నర్సుగా సేవలు అందించారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రోగులపాలిట దైవస్వరూపంగా ఉండే నైటింగేల్ యుద్ధ సమయాల్లో క్షతగాత్రులును వెతుక్కుంటూ వెళ్ళి వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడిన మహోన్నత మూర్తి అని అన్నారు. అనంతరం నర్సులు పీకేఎల్ వసుంధర, జి.దయమాణి, పి.లక్ష్మీప్రసన్న, కె.శాంతి, పి.రాధిక, కె.శాంతకుమారి, టి.స్వర్ణలత, రోజమ్మ, ప్రమీళ, కె.జ్యోతి లక్ష్మీలను శాలువాలతో ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలం కార్యదర్శి యిందుకూరి ప్రసాదరాజు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఆర్‌బీకేల ద్వారా విక్రయించుకోవాలి



తుందుర్రులో రైతులతో మాట్లాడుతున్న ఏఓ నిమ్మల శ్రీనివాస్

భీమవరం అర్బన్: దాళ్వా సాగులో మాసూళ్లు పూర్తయ్యి ఒబ్బిడైన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్మి మోసపోవద్దని రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా విక్రయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ రైతులకు సూచించారు. మండలంలోని తుందుర్రు, బేతపూడి గ్రామాలలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ కళ్లాల్లో ధాన్యపురాశులను, చేలను పరిశీలించారు. మండలంలో సుమారు 9 వేల ఎకరాలలో దాళ్వా సాగు చేయగా ఇప్పటివరకు 5 వేల 500 ఎకరాలలో దాళ్వా సాగు మాసూళ్లు పూర్తయ్యాయన్నారు. 5 వేల ఎకరాలకు సంబంధించి ధాన్యాన్ని ఆర్‌బీకే సెంటర్ల ద్వారా కొనుగోలు చేశామని మిగిలిన 3 వేల 500 ఎకరాలకు సంబంధించి రైతులు ఒబ్బిడైన ధాన్యాన్ని ఆర్‌బీకే సెంటర్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా విక్రయించుకోవాలని సూచించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు



ఆకివీడులో విద్యార్థిని అభినందిస్తున్న అధికారులు



కాళ్లలో పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో యూటీఎఫ్ నాయకులు

కాళ్ల: ఇష్టంతో చదివితే విజయాలు సాధించవచ్చని పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ శ్యామసుందర్ తెలిపారు. ఆకివీడు హైస్కూల్లో పదో తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ఎ.దుర్గా దేవి ప్రసన్న (573 మార్కులు) అభినందన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగావిచ్చేసిన పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి శ్యాంసుందర్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కు సాధించడం అభినందిని ఈ కార్యక్రమంలో సీఎంవో అందే రామకోటేశ్వరరావు, ఏఎంఓ శ్రీమన్నారాయణ, స్టేట్ అబ్జర్వర్ షేక్ అబ్దుల్ ఘని, ఆకివీడు ఎంఈఓ రవీంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో

కాళ్ల: పదో తరగతి పరీక్షల్లో కాళ్ల మండలంలోని ప్రతీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి ప్రతిభావంతులకు యూటీఎఫ్ కాళ్లమండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పురస్కారాలు అందించారు. కాళ్ల మండలం కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఒక్కక్కరికి రూ.1000 విలువైన ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్ర, పెనుమత్స విశ్వనాథరాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీఎస్ విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి ఏ.రామభద్రం కోశాధికారి సీహెచ్ పట్టాభిరామయ్య పాల్గొన్నారు.

రేపు జాబ్ అవేర్‌నెస్ ప్రోగ్రాం

భీమవరం(ప్రకాశం చౌక్): ఏపీఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం భీమవరం పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్ – విజ్ఞాన సాంస్కృతిక వికాస కేంద్రం లో జాబ్ అవేర్నెస్ సదస్సును నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎ. వీరయ్య, వి సువర్ణ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారనీ, నిరుద్యోగుల్లో ఎక్కువ శాతం ఉపాధి అవకాశాల పై అవగాహన లేక మంచి ఉద్యోగాలు పొందడం లేదనీ, అటువంటి వారికి అవగాహన కలిగించేందుకు, వివిధ రంగాల్లో అపార అనుభవం ఉన్న నిష్ణాతులతో ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్ ప్రణాళికకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. అనుకూలతను బట్టి నిరుద్యోగ యువతకు అతి తక్కువ ఖర్చుతో కోచింగ్ కూడా ఇప్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రూ.కోటితో డ్రెయిన్లు, రహదారుల నిర్మాణం



పెనుగొండలో రూ.కోటితో చేపట్టబోయే పనుల వివరాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పెనుగొండలో రూ. కోటితో రహదారులు, డ్రెయిన్లు పనులు చేపటనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. పెనుగొండలో జీజీపీ నిధులతో చేపట్టబోయే పనులను తూర్పుపాలెంలోని కార్యాలయంలో పరిశీలించారు. ఐదు సచివాలయాల పరిధిలోనూ వీటితో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పెనుగొండలో కోడి పందేల దిబ్బ, నగరేశ్వర స్వామి కాలనీల్లో రహదారులు, విద్యుత్, త్రాగునీటి సదుపాయాలను కోట్లాది రూపాయల వ్యయంతో పూర్తి చేసినట్లు తెలిపారు. అదే విధంగా నాయీ బ్రహ్మణ, కార్పెంటర్, ఎలక్ట్రిషియన్స్, ఆర్ఎంపీ, కాపు, బీసీ కమ్యూనిటీ భవనాలకు రూ. 2 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే పలు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. నాడు–నేడులో ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి పూర్తి చేయగా, రూ.3 కోట్లుతో చెరుకువాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు, వీటితో పాటు మండల పరిషత్ నిధులతోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మరిన్ని నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజులు పాల్గొన్నారు.

వైద్య సేవలు విస్తృత పరచాలి

పెనుగొండ: పేదల వైద్యం వారి ముంగిటకే అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకొన్నారని, దీనికి అనుగుణంగా వైద్య సేవలు మరింత విస్తృత పరచాలని మాజీమ ంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం పెనుగొండ సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో తూర్పుపాలెంలో నిర్వహించారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తే సీఎం జగన్ ఆరోగ్యశ్రీలో మరిన్ని జబ్బులను చేర్చి పటిష్టంగా అమలు చేస్తున్నారన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతీ పేదవాడికి వైద్యం సక్రమంగా అందించాలని కోరారు. సమావేశంలో అభివృద్ధి కమిటీ సభ్యుడు నూలి లక్షణ్ స్వామి, వైద్యాధికారులు డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ రాంబాబు పాల్గొన్నారు.